క్లుప్తంగా

17 నుంచి 'సీఎం కప్'

ఎంపీడీఓ పాండు

కొడంగల్: ఈ నెల 17నుంచి మూడు రోజుల పాటు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పాండు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సీఎం కప్ 2023 పేరుతో ఈనెల 17 నుంచి 19 వరకు స్థానిక జెడ్పీహెచ్ఎస్ మైదానంలో పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్‌లో పోటీలు ఉంటాయన్నారు. 15నుంచి 36 ఏళ్ల లోపు వయస్సు ఉన్న యువతీయువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు పంచాయతీ కార్యదర్శిని లేదా మున్సిపల్ మేనేజర్‌ను సంప్రదించాలన్నారు. ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆటల పోటీలను పర్యవేక్షిస్తారని వివరించారు.

రేవంత్‌రెడ్డి యాదవులకు క్షమాపణ చెప్పాలి

కౌన్సిలర్ మధుయాదవ్



మాట్లాడుతున్న కౌన్సిలర్ మధుయాదవ్

కొడంగల్: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గొల్ల కురుమలను అవమానించే విధంగా మాట్లాడడం సరికాదని సంఘం నాయకుడు, మున్సిపల్ కౌన్సిలర్ మధుయాదవ్, దౌల్తాబాద్ ఎంపీపీ విజయ్‌కుమార్ అన్నారు. శనివారం వారు పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట మండలాలకు చెందిన గొల్ల కురుమలు సమావేశమయ్యారు. రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన మాటలను సంఘం తరపున ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గొల్ల కురుమల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.14 లక్షలతో పీహెచ్‌సీకి మరమ్మతులు

పంచాయతీ రాజ్ శాఖ ఏఈ నందిని



ఆస్పత్రిలో కొనసాగుతున్న పనులు

తాండూరు రూరల్: వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పంచాయతీ రాజ్ శాఖ ఏఈ నందిని అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. ఆస్పత్రుల ఆధునికీకరణకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందన్నారు. మండల పరిధిలోని జినుగుర్తి పీహెచ్‌సీ మరమ్మతులకు పంచాయతీ రాజ్ విభాగం నుంచి రూ.14లక్షల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇప్పటికే పనులు ప్రారంభించారని వివరించారు. ప్రస్తుతం ఫ్లోరింగ్, ప్రహరీ, టాయిలెట్స్, ప్రధాన గేటు పెయింటింగ్ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ నెలాఖరుకు పనులు పూర్తవుతాయని చెప్పారు.

మూఢ నమ్మకాలను వీడండి

ఎస్ఐ రవిగౌడ్



మాట్లాడుతున్న ఎస్ఐ రవిగౌడ్

కొడంగల్: మూఢ నమ్మకాలను వీడాలని ఎస్ఐ రవిగౌడ్ అన్నారు. మండల పరిధిలోని బూర్జుఖాన్‌పల్లి గ్రామంలో శనివారం కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. మూఢ నమ్మకాలతో ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయని వివరించారు. కుల మతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. ఎస్సీ ఎస్టీ చట్టాల గురించి, బాల్య వివాహల గురించి, సీసీ కెమెరాల ఏర్పాటు గురించి, డయల్ 100, హెల్మెట్ ధరించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

వైభవంగా ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజలో పాల్గొన్న నాయకులు

అనంతగిరి: వికారాబాద్ మండల పరిధిలోనలి ఎర్రవల్లిలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్‌కుమార్, వడ్లనందు ఫౌండేషన్ చైర్మన్ వడ్లనందు ప్రత్యేక పూజలు చేశారు.

కర్ణాటక ఫలితాలు రాష్ట్రంలో ప్రభావం

డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

కుల్కచర్ల: కర్ణాటక ఎన్నికల ఫలితాలే మన రాష్ట్రంలో ప్రభావం చూపుతాయని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. శనివారం కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో మండల కేంద్రంలో టపాసులు పేల్చి, స్వీట్లు తినిపించుకుని సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే నిరుపేదల అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, కుల్కచర్ల ఎంపీటీసీ సభ్యుడు ఆనందం, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, నాయకులు విఠల్, వెంకటయ్య, యాదయ్య, సురేశ్, శ్రీనివాస్, శుక్లవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, బాలకృష్ణ, వెంకట్ పాల్గొన్నారు.

రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌దే అధికారం

తాండూరు రూరల్: కర్ణాటక ఎన్నికల మాదిరిగానే తెలంగాణలోనూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బోయ అశోక్ కుమార్ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన మెజార్టీతో సాధించడంతో మండల పరిధిలోని కరన్‌కోట్ గ్రామంలో విజయోత్సవాలు నిర్వహించారు. బైక్ ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తాలో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. తాండూరులోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

కొడంగల్‌లో విజయోత్సవం

కొడంగల్: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మెజార్టీ రావడంతో కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సావాల్లో మునిగిపోయారు. శనివారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నివాసం నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ఊరేగింపు నిర్వహించారు. టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. తెలంగాణలోనూ రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, పీసీసీ సభ్యుడు మహ్మద్ యూసుఫ్, పార్టీ మండల అధ్యక్షుడు



కుల్కచర్ల: ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు

ప్రశాంత్, సోమశేఖర్, నయీం, శంకర్‌నాయక్, ఆసిఫ్‌ఖాన్, భీంరాజు తదితరులు పాల్గొన్నారు.

బంట్వారం మండల కేంద్రంలో..

బంట్వారం: కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో పార్టీ నాయకులు శనివారం మండల కేంద్రంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశం, నాయకులు ఎస్.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణలోనూ కాంగ్రెస్‌కే పట్టం'

మర్పల్లి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ అన్నారు. శనివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో పార్టీ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చుతూ సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీయుద్దీన్, అబ్రహం, నాయకులు గణేశ్, సర్వేశ్, మల్లేశ్‌యాదవ్, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తులసీదాస్, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్: కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. జిల్లా మహిళ అధ్యక్షురాలు శోభారాణి, మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ రియాజ్, బుద్ధారం మాజీ సర్పంచ్ వెంకటయ్య, నాయకులు నర్సింలు, షబీర్, అనంత్‌రావు, మల్లప్ప, ఫయాజ్, వెంకటరెడ్డి, గోపాల్‌తో తదితరులు పాల్గొన్నారు.

మోమిన్‌పేట మండల కేంద్రంలో..

మోమిన్‌పేట: కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించిన నేపథ్యంలో శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ప్రధాన రోడ్డుపై బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మానయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సిరాజుద్దీన్, వెంకటేశ్ యాదవ్, శ్రీనివాస్, మహ్మద్ హాజీ, అస్లాం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్‌లో కాంగ్రెస్ సంబురాలు

అనంతగిరి: కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అఖండ విజయం సాధించిన నేపథ్యంలో శనివారం వికారాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి, స్వీట్లు తినిపించుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు బీజేపీని నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్, సీనియర్ నాయకులు జాఫర్, అనంతయ్య, సతీశ్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.



తాండూరు రూరల్: కరన్‌కోట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు



కొడంగల్: స్వీట్లు పంచుతున్న నాయకులు



మర్పల్లి: మర్పల్లిలో టపాసులు కాల్చుతున్న కాంగ్రెస్ నాయకులు



పెద్దేముల్: మిఠాయి తినిపించుకుంటున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



మోమిన్‌పేట మండల కేంద్రంలో ..



పరిగి: స్వీట్లు తినిపిస్తున్న పార్టీ నాయకులు



కొడంగల్ రూరల్: నృత్యం చేస్తున్న యువకులు

'భట్టి' పాదయాత్రను విజయవంతం చేయండి

డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి

పరిగి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపడుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 14న సాయంత్రం 6గంటలకు పరిగి నియోజకవర్గంలోని తొండుపల్లిలో పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. భట్టి విక్రమార్కను నియోజకవర్గానికి స్వాగతం పలికేందుకు జిల్లాలోని పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. రాత్రికి తొండుపల్లి గ్రామంలోనే బస చేస్తారన్నారు. సోమవారం నియోజకవర్గ ప్రజలతో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జగన్, ఆంజనేయులు, శివకుమార్, నాగవర్ధన్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

యువతి వివాహానికి కానుక అందజేత



వంటసామగ్రి అందజేస్తున్న సర్పంచ్

కుల్కచర్ల: పంచాయతీ పరిధిలో ప్రతీ కుటుంబానికి తాము అండగా ఉంటామని పటేల్ చెరువు తండా సర్పంచ్ శాంతిబాయితుల సిరాం అన్నారు. శనివారం పటేల్‌చెరువు తండా పంచాయతీ పరిధిలోని మంచికుంట తండాలో రుక్కిబాయిహన్మంతుల కూతురు శైలజ వివాహానికి పెళ్లి కానుకగా రూ.10వేల విలువైన బియ్యం, పప్పు, నూనె తదితర వంట సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము, గఫూర్, కిషన్ నాయక్, శ్రీను, లక్ష్మణ్, తులసి, రామ్, మాణిక్‌పవార్, గోపాల్, పాండు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

ఎంఈఓ హరిశ్చందర్

పూడూరు: ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి హరిశ్చందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కంకల్, కడుమూరు జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో విద్యార్థుల సమయాన్ని వృథా చేయకుండా కృత్యాధార బోధనను అభ్యసించాలని సూచించారు. విద్యార్థులు క్యాంపులను సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్లు, ఎస్ఎంసీ చైర్మన్లను కోరారు. సమ్మర్ క్యాంపును విజయవంతంగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంతోష, అఫ్జల్, ఎస్ఎంసీ చైర్మన్‌లు సత్యనారాయణ, వెంకటస్వామి, శేఖర్, సీఆర్పీ జంగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సానుకూలంగా సమస్య పరిష్కరించండి



అనంతగిరి: ర్యాలీ నిర్వహిస్తున్న జేపీఎస్‌లు, ఓపీఎస్‌లు

వికారాబాద్‌లో జేపీఎస్‌ల ర్యాలీ

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలో శనివారం జేపీఎస్‌లు, ఓపీఎస్‌లు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయం నుంచి ఎంఆర్‌పీ చౌరస్తా అక్కడి నుంచి దీక్ష స్థలి వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా నాయకులు మాట్లాడుతూ జేపీఎస్ సోని ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ప్రభుత్వం సానుకూల వాతవరణంలో మా సమస్యలను పరిష్కరించాలన్నారు. వెంటనే జీఓ ఇచ్చి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. జేపీఎస్‌ల దీక్షకు బీఆర్‌టీయూ(భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.కృష్ణయ్య, బీఎస్పీ వికారాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్ది అంజయ్య తదితరులు సంఘీభావం తెలిపారు.

జేపీఎస్‌లకు బీఆర్‌టీయూ సంఘీభావం

వికారాబాద్ అర్బన్: పంచాయతీ జూనియర్ కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ న్యాయం చేస్తారని బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.కృష్ణయ్య అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో జేపీఎస్‌లు చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమంలో శనివారం పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు.



వికారాబాద్ అర్బన్: మాట్లాడుతున్న బి.కృష్ణయ్య

ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. జేపీఎస్‌లు రాజకీయ పార్టీల ఊబిలో పడకూడదని, బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ మీ సమస్యల పట్ల సానుకూలంగా ఉన్నారని, తప్పకుండా పరిష్కరిస్తారని హామీనిచ్చారు. మీ యూనియన్ ప్రతినిధులతో ప్రభుత్వం మాట్లాడే విధంగా బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రతినిధి బృందం సీరియస్‌గా ప్రయత్నిస్తోందన్నారు. రెచ్చగొట్టే సంఘాలకు, రాజకీయ పార్టీలకు దూరంగా ఉండాలని సూచించారు. జేపీఎస్‌లు అనవసరంగా ఆందోళన చెంది ప్రాణాలమీదికి తెచ్చుకోవద్దన్నారు.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: మానసిక ఒత్తిడిని తట్టుకోవాలంటే ప్రతి ఒక్కరు యోగా చేయాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మార్కెట్ యార్డులో శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరంగారెడ్డి ఆధ్వర్యంలో ఋషి సాధన యోగా శిక్షణ కేంద్రం సౌజన్యంతో సీక్రెట్స్ ఆఫ్ నేచర్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి రోజు యోగా చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఋషి సాధన యోగా కేంద్రం వారు సనాతన సంస్కృతి, వినూత్న యోగా శిక్షణ, జీవన విధానంపై యోగాపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. చేవెళ్లలో జ్ఞాననిధి ప్రేమ్ చిద్విలాస్ ఆచార్య బాబుజీచే కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింలు, మండల మహిళా అధ్యక్షురాలు లత, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాంరెడ్డి, పూజారి సురేష్, నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ కృషితోనే అన్ని వర్గాలకు మేలు

ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

బషీరాబాద్: అంబేడ్కర్ అందరి వాడని తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండల పరిధిలోని కొర్విచెడ్ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబేడ్కర్ వల్లే దేశంలోని ప్రతీ ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామ్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాజు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ నవీన్‌రెడ్డి, నాయకులు తాహెర్‌బాండ్, రజాక్ పాల్గొన్నారు.

మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు

యాలాల: రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పగిడియాల గ్రామంలో టీఎస్ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐకేపీ, డీసీఎంఎస్, ఎఫ్‌పీఓల ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మండలంలో 22 కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా, ఎంపీటీసీ సభ్యుడు రాములు, సర్పంచ్‌లు బసిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్ అశోక్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కమాల్‌పూర్ మల్లేశం, రాజురెడ్డి, సప్తగిరిగౌడ్, మల్లప్ప తదితరులు ఉన్నారు.



బషీరాబాద్: కొర్విచెడ్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

తాండూరు టౌన్: విద్యాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అన్నారు. ఇటీవల విడుదలైన పది, ఇంటర్ పరీక్షల ఫలితాల్లో టాపర్‌లుగా నిలిచిన పలువురు విద్యార్థులను శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం గురుకులాలను స్థాపించి, ఉత్తమ విద్యా బోధనలను అందిస్తోందన్నారు. విదేశాలకు వెళ్లే విద్యార్థుల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దానిని సాధించుటకు యత్నించాలన్నారు. చిన్నవయసులో వ్యసనాలకు బానిసలు కాకుండా, బాగా చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలని సూచించారు. తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో ఏ విద్యార్థి సమస్యల్లో ఉన్నా తన వంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అందరితో సెల్ఫీలు దిగుతూ సరదాగా గడిపారు.

కార్పొరేట్ శక్తులకు అండగా బీజేపీ

సీపీఐ జిల్లా కార్యదర్శి బషీర్

కొడంగల్ రూరల్: బీజేపీ ప్రభుత్వ విధానాలతో దేశంలో వివిధ రంగాల్లో అన్యాయాలు జరుగుతుండడంతో సీపీఐ ఆధ్వర్యంలో బీజేపీకో హఠావో.. దేశ్‌కో బచావో కార్యక్రమాన్ని చేపట్టామని పార్టీ జిల్లా కార్యదర్శి ఇందనూర్ బషీర్ అన్నారు. శనివారం పట్టణంలోని బాలాజీనగర్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం మతాలు, కులాలు, భాష పేరుతో విద్వేశాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు అండగా నిలుస్తూ.. పేదల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎండీ.మహమ్మద్, కొడంగల్, దౌల్తాబాద్ మండలాల కార్యదర్శులు శ్యాం సుందర్, రాజు, పార్టీ నాయకులు ఎండీ.ముస్తాఫా, నీటూర్ సర్పంచ్ వెంకటప్ప, చౌడాపూర్ శ్రీనివాసులు, గౌరారం లక్ష్మణ్, మల్లప్ప, రఫీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బషీర్

ఆత్మరక్షణకు 'కళరిపయట్టు'



మాస్టర్ రమేశ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు

వేసవి పఠనా శిబిరంలో విద్యార్థులకు అవగాహన

కొడంగల్ రూరల్: ఆత్మరక్షణతోపాటు ఆరోగ్యం, శరీర ధారుఢ్యం పెంపొందించుకునేందుకు కళరిపయట్టు ఉపయోగపడుతుందని మాస్టర్ రమేశ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అప్పాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో కొనసాగుతున్న వేసవి శిబిరంలో మాస్టర్ రమేశ్ విద్యార్థులకు కళరిపయట్టుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ నైరుతి తీరంలో ఆధునిక కేరళలో ఉద్భవించిన భారతీయ యుద్ధ కళ కళరిపయట్టు అన్నారు. ఈ కళను కేరళలో నేర్చుకుని మన రాష్ట్రంలో విద్యార్థులకు, యువతీ యువకులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో వేసవి పఠనా శిబిరంలో విద్యార్థులకు వారంలో ఒకరోజు వినూత్న కార్యక్రమంలో భాగంగా శనివారం అప్పాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల శిక్షణ అందించారు. ఈ యుద్ధ కళ తమని తాము అత్యవసర పరిస్థితుల్లో కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది వీరేశం, వెంకటయ్య, గ్రామస్తులు మాస్టర్ రమేశ్‌ను ఘనంగా సన్మానించారు.

అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్: అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని 7, 9, 27వ వార్డుల్లో కోటి రూపాయలతో మూడు పార్కుల నిర్మాణం, 18వ వార్డులో రూ.38లక్షలతో అంతర్గత మురుగు కాల్వ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకే ప్రభుత్వం పార్కుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజల ఆరోగ్యానికి పార్కులు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నట్‌రాజన్, కమిషనర్ వెంకన్న, మాజీ చైర్మన్ విశ్వం, కౌన్సిలర్లు కౌసల్య, శంకర్, ఈశ్వర్‌రాజు, ప్రతాప్‌రెడ్డి, ప్రేమలతా, యుగేందర్, జమృద్‌ఖాన్, శేఖర్, రాఘువేందర్, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.